21.05.2003

**రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా**

**విదేశీమారక నియంత్రణ విభాగం**

కేంద్ర కార్యాలయం, ముంబయి - 400 001

ఎపి(డిఐఆర్క్రమం) గస్తీ పత్రం నెం.103.

**అందరు విదేశీమారక అధికృత డీలర్లకు**

ఆర్యా!

**అంతర్జాతీయ క్రెడిట్ కార్డులు - నివాసులకు వసతుల ఉదారీకరణ**

24.1.03న అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల ఉపయోగం గురించి గస్తీ పత్రం (నెం.73 ఎ.పి.(డిఐఆర్క్రమం) జారీ అయింది. అధికృత డీలర్లు గమనించమని కోరుతున్నాం.

2. ఉదారీకరణలో భాగంగా నివాసవ్యక్తులు విదేశీ కరెన్సీ ఖాతాను మనదేశం అధికృత డీలర్ వద్ద ఉంచుకొన్నా లేదా విదేశ బ్యాంకులో ఉంచుకొన్నా విదేశమారక నియమావళి ప్రకారం అంతర్జాతీయ క్రెడిట్ కార్డులు పొందడానికి అర్హులు. వీటిని విదేశీబ్యాంకులు, పేరుపొందిన ఏజన్సీలు జారీచేసి ఉండవచ్చు. కార్డుకు అయ్యే చార్జీలు మనదేశంలో / విదేశంలో కార్డు ఉన్నవారికి ఉన్నవిదేశీ కరెన్సీ ఖాతాలోంచి లేదా చెల్లింపుల ద్వారా, మనదేశంలో ఉండే బ్యాంకు ద్వారానే చెల్లించాలి. కార్డు ఉన్నవారికి ఉన్న విదేశీ కరెన్సీ ఖాతాలోంచి లేదా చెల్లింపు ద్వారా, మనదేశం నుంచి బ్యాంకు ద్వారానే చెల్లించాలి. అప్పుడు కార్డు ఉన్నవారికి కరెంటు లేదా పొదుపుఖాతా ఉండాలి. ఈ ప్రయోజనం చెల్లింపును ప్రత్యక్షంగా కార్డు జారీ చేసిన ఏజన్సీకి చెయాలి. **కానీ మూడో కక్షిదారుకు చెల్లించకూడదు.**

3. బ్యాంకులు జారీచేసిన కార్డు పరిమితే క్రెడిట్ పరిమితిగా వర్తిస్తుందని స్పష్టీకరించడమైనది. ఈ వసతి కింద ఆర్బిఐ చెల్లింపులకు ఏవిధమైన ద్రవ్యపరిమితి విధించలేదు.

4. ఇదే పరిమితి ప్రస్తుతం నివాసస్తులయిన అంతర్జాతీయ క్రెడిట్కార్డు వినియోగదారులకు వర్తిస్తుంది. నిషేధవస్తువులు, లాటరీటిక్కెట్లు, నిషేధలేదా నివారిత పత్రికలు, స్వీప్ స్టేక్స్

పాల్గొనడం, కాల్‌బ్యాక్ సేవల చెల్లింపులు మొ॥ చేయకూడదు.

5. అధికృత డీలర్లు గస్తీ పత్రంలోని విషయాలను సంబంధితుల దృష్టికి తీసుకుపోవాలి.

6. ఈ గస్తీ పత్రంలోని నిర్దేశాలు ఫెమా చట్టం 1999 (1999 నాటి 42 వ చట్టం)లోని సెక్షన్ 10(4) , సెక్షన్ 11(1) కు లోబడి జారీ అయ్యాయి.

మీ విధేయులు

**(గ్రేస్ కోషీ)**

చీఫ్ జనరల్ మేనేజర్